## మార్చి 4వ తేదిన జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

### జగన్నాథగట్టు పై హెలిపాడ్,వేదిక స్థలాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్,ఎస్పీ

కర్నూలు, ఫిబ్రవరి, 29 : జగన్నాథగట్టు పై నిర్మించనున్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మార్చి 4వ తేదిన శంకుస్థాపనను చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు.జగన్నాథగట్టు పై జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి మార్చి 4వ తేదిన ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజతో కలిసి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య హెలిపాడ్, వేదిక స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్నాథగట్టు పై నిర్మించనున్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి శంకుస్థాపన చేయనున్నట్లు తాత్కాలికంగా నిర్ణయించినట్లు సమాచారం వచ్చిన నేపథ్యంలో హెలిప్యాడ్, వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్నామని తెలిపారు..


RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక



విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, ఆర్సి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194



కర్నూలు సంపుటి : 03 సంచిక : 329 శుక్రవారం 01-03-2024 పేజీలు :04 వెల:రూ. 2.00


# మోదీ సర్కార్ గుడ్ న్యూస్..



### కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలివే..

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎం సూర్యఘర్ యోజనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా సౌర విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత్ విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించారు. 2025 నాటికి ప్రతి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం మీద రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుకు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ పథకంతో పేదలకు ఏడాదికి రూ.18 వేల వరకు లబ్ది చేకూరుతుందని కేంద్ర మంతి అనురాగ్ ఠాకూర్ వివరించారు. సౌర విద్యుత్‌ను ప్రోత్సహించేం దుకు.. ఈ పథకానికి రూ.75021 కోట్ల నిధులు కేటాయించారు. ఈ పథకాన్ని ఫిబ్రవరి 13న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. అంతేకాకుండా.. చిప్ ఎకోసిస్టమ్ కోసం రూ. 1.26 లక్షల కోట్ల సంచిత పెట్టుబడికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 1.26 లక్షల కోట్ల విలువైన చిప్ ఎకోసిస్టమ్ కోసం సంచిత పెట్టుబడిని కేంద్రం ఈరోజు ఆమోదించిందని అశ్విని వైష్ణవ్ చెప్పారు. ధొలేరా యూనిట్ రూ. 91,000 కోట్లు, అస్సాం యూనిట్ రూ. 27,000 కోట్లు, సనంద్ యూనిట్ రూ. 7,600 కోట్లుగా నిర్ణయించారు.గుజరాత్‌లోని సనంద్‌లోని మూడవ చిప్ ఫ్యాబ్ యూనిట్‌లో, అఉ పవర్, జపాన్‌కు చెందిన పునరుజ్జీవన సంస్థలు రోజుకు 15 మిలియన్ చిప్‌లను ఉత్పత్తి చేస్తాయి, ఉత్పత్తి చేస్తాయని వివరించారు. అస్సాంలో ఏర్పాటు చేయనున్న సెమీకండక్టర్ యూనిట్‌లో టాటా రూ.27,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. చాలా పెద్ద ఆటో కంపెనీ లు ఈ ప్లాంట్ చిప్‌లను ఉపయోగిస్తాయని, ఇది రోజుకు 48 మిలియన్ చిప్‌లను ఉత్పత్తి చేస్తుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు.భారతదేశంలో ప్రధాన కార్యాలయంతో ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబిసిఏ) ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027-28 వరకు ఐదేళ్ల కాలానికి రూ.150 కోట్ల వన్-టైమ్ బడ్జెట్ మద్దతును కూడా ఆమోదించింది.పన్నెండు క్లిష్టమైన, వ్యూహాత్మక ఖనిజాలను ప్రభుత్వం గుర్తించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. అవి: ఎరిలియం, కాడ్మియం, కోబాల్ట్, గాలియం, ఇండియం, రీనియం, సెలీనియం, టాంటాలమ్, టెల్లూరియం, టైటానియం, టంగ్‌స్టన్, వనాడియం.. రాయల్టీ రేటు నిర్దేశానికి నేటి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం వల్ల దేశంలోనే తొలిసారిగా ఈ 12 ఖనిజాల బ్లాకులను వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వం వీలు కల్పిస్తుంది. ఖనిజాలపై రాయల్టీ రేటు అనేది బ్లాకుల వేలంలో బిడ్డర్లకు ముఖ్యమైన ఆర్థికపరమైన అంశం.. ఇది మొత్తం 24 కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాల కోసం రాయల్టీ రేట్ల హేతుబద్ధీకరణను పూర్తి చేస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.

# నేటినుంచి ఏపిలో ఇంటర్ పరీక్షలు



### అమల్లో నిముషం నిబంధన సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

అమరావతి,ఫిబ్రవరి29: ఏపీలో మార్చి 1న శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. నిముషం నిబంధనతో పాటు, సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కాపీచేస్తూ దొరికితే పూర్తిగా డిబార్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. మార్చి 1 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుండగా.. మార్చి 2న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభంకానున్నాయి. మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు, మార్చి 2 నుంచి 20 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,559 కేంద్రాలను (ఎనిబిస ఇలీజీప అనిబిసబ) ఏర్పాటుచేశారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు 10 లక్షలకుపైగా అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరం 4.73 లక్షల మంది, ఇంటర్ రెండో సంవత్సరం 5.29 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇప్పటికే ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను బోర్డు విడుదల చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులు సంబంధిత కాలేజీ యాజమాన్యాల ద్వారా పొందవచ్చు. వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఇంటర్ బోర్డు పలు సూచనలు చేసింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వీటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని గదుల్లో అధికారులు సీసీ కెమెరాలు అమర్చారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల హాజరును ఆన్‌లైన్ ద్వారా తీసుకో నున్నారు. అలాగే పరీక్ష పేపర్లకు క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. పేపర్‌ను ఎక్కడ ఫొటో తీసినా, స్కాన్ చేసినా వెంటనే వివరాలు తెలిసిపోయేలా చర్యలు తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష హాల్‌టికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌తో పాటు తమ కాలేజీ ఐడీ కార్డును కూడా పరీక్షలకు తీసుకుని వెళ్లాలి. పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. కాబట్టి విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. అలాగే విద్యార్థులు పరీక్షల్లో సమాధానాలు రాసేందుకు బ్లూ లేదా బ్లాక్ ఇంక్ పెన్నులు మాత్రమే వాడాలి. విద్యార్థులు క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకుని వెళ్లకూడదు. పరీక్షా కేంద్రాల్లో నిర్దేశిరచిన సీట్లలో మాత్రమే విద్యార్థులు కూర్చుని పరీక్షలు రాయాలి. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ -25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది.

# కాపుల పట్ల సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ: వైవీ సుబ్బారెడ్డి



విశాఖపట్నం, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కాపులది కీలక పాత్ర అని.. కాపుల పట్ల సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.గురువారం నగరంలో కాపు సామాజిక భవనం భూమి పూజా కార్యక్రమంలో సుబ్బారెడ్డితో పాటు మంత్రులు, పార్టీ కీలక నేతలు పాల్గొని మాట్లాడారు.సీఎం జగన్ కాపుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. కాపులకు రూ. 25 కోట్లు భూమి కేటాయించడమమే ఇందుకు నిదర్శనం. అదీ విశాఖ నడిబొడ్డున.. హైవే పక్కన 50 సెంట్లు కేటాయించడం సంతోషంగా ఉంది. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కాపులది కీలక పాత్ర. కాపులతో పాటు యాదవుల సామాజిక భవనం నిర్మాణం కోసం కూడా 50 సెంట్ల భూమి కేటాయించారు. రాజ్యసభ నిధుల నుంచి కాపు, యాదవ సామాజిక భవనాలకు కోటి రూపాయలు ఖర్చు చేస్తాను అని ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు."రూ. 25 కోట్లు విలువైన 50 సెంట్లు భూమిని కాపు భవనానికి సీఎం జగన్ కేటాయించారు. త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తాం. విశాఖ నగరంలో ఇప్పటికే అనేక కళ్యాణ మండపాల నిర్మాణం పూర్తి చేశాం. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున 31మంది కాపులు పోటీ చేసేందుకు సీఎం జగన్ అవకాశం కల్పించారు. ఆ 31 మందిలో 29 విజయం సాధించారు. ఐదుగురికి మంత్రి పదవులు ఇచ్చారు. కాపుల ఆరాధ్య దైవం రంగాను చంపిన వారికి.. ముద్రగడ పద్మనాభంను అవమానించిన వారికి మద్దతు చెబుతారో.. కాపులకు మేలు చేసిన వారికి అండగా ఉంటారో మీరే(కాపులను ఉద్దేశించి..) నిర్ణయించుకోవాలని అని మంత్రి గుడివాడ అమర్నాథ్ పిలుపు ఇచ్చారు.అన్ని వర్గాల ప్రజలకు సీఎం జగన్ మేలు చేస్తున్నారు. బడుగు బలహీన వర్గాలకు పదవుల్లో పెద్ద పీట వేశారు. కాపు నేస్తం పథకం ప్రవేశ పెట్టారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కులగణన చేపట్టారు. కాపు బిడ్డకు ఎంపీగా పోటీ చేసే అవకాశం సీఎం జగన్ కల్పించారు. కాపులకు సేవ చేసేందుకు మేము ఎప్పుడు ముందు ఉంటాం అని బొత్స ఝాన్సీ అన్నారు.ఇంకా.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీదర్, కొండా రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయన పేరు పవన్ కల్యాణే కాదు: మంత్రి అంబటి

రాజమహేంద్రవరం: తాడేపల్లిగూడెం సభతో అసలు ఏం సందేశం ఇచ్చారని.. జెండా సభకు జనాలు రాకపోవటంతో ఆలస్యంగా మొదలుపెట్టారని ప్రతిపక్ష కూటమిని ఉద్దేశించి ఏపీ జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు.గురువారం రాజమహేంద్రవరంలో మంత్రి రాంబాబు మీడియాతో మాట్లాడారు... టీడీపీ జనసేన పొత్తు అట్టర్‌ఫ్లాప్. తాడేపల్లిగూడెం సభలో ఏం సందేశం ఇచ్చారు?. పవన్ షేరింగ్ గురించి మాట్లాడతారేమోనని అంతా ఎదురుచూశారు. పవర్ స్టార్ అన్నారుకానీ.. పవర్‌షేరింగ్ గురించి మాట్లాడలేదు. సీఎం జగన్‌ను దూషించడం కోసమే జెండా సభ జరిగినట్లుంది. జనసైనికులు చెవిలో పూలు పెట్టుకొని వచ్చారని చంద్రబాబు భావించినట్టున్నారు.పవన్ కల్యాణ్ అంటే నాకు గౌరవం ఉంది. ఆయన మంచి నటుడు. కానీ, రాజకీయాలకు పనికొచ్చే మనిషి కాదు. పవన్ ఇప్పుడు ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారు. పి?చ్చి, పిచ్చి సినిమా డైలాగులు కొడుతున్నారు. ప్రశ్నించడం కోసమే పార్టీ పెట్టానన్న పవన్.. ఇప్పుడు తనను ప్రశ్నించొద్దంటున్నాడు. పవన్ ఎవరిని బెదిరిస్తున్నాడు?. పవన్ చీప్ బ్లాక్‌మెయిలింగ్ చేస్తున్నాడు.



పవన్‌ను నమ్ముకుంటే కుక్క తోక పట్టుకుని గోదారి ఈదినట్లే. పవన్‌ను నమ్ముకున్న అమాయకుల పరిస్థితి ఏంటి?. పవన్‌కు అసలు పార్టీ నడపడం రాదు... చంద్రబాబుని జైల్లో పెడితే బాధేసిందని పవన్ విలపించారు. మరి వంగవీటి రాధను హత్య చేసినప్పుడు పవన్‌కు బాధ కలగలేదా?.. ముద్రగడను వేధించినప్పుడు బాధ కలగలేదా? అని అంబటి ప్రశ్నించారు. కాపు సోదరులంతా పవన్ గురించి ఆలోచించుకోవాలి.పవన్ కల్యాణ్ నాలుగో పెళ్లాం నాదెండ్ల మనోహర్. సీఎం జగన్‌ను తొక్కేస్తానంటూ పిచ్చి మాటలు మాట్లాడాడు. లేకుంటే తన పేరు పవన్ కల్యాణే కాదని అన్నాడు. అవును.. ఆయన పేరు పవన్ కల్యాణ్ కాదు. జగన్‌ను అధఃపాతాళానికి తొక్కాలంటే.. పవన్‌ను పుట్టించిన వాళ్లు రావాలి. ఏది అనుకున్నాడో దాని గురించి నిలబడే నాయకుడు వైఎస్ జగన్. అలాంటిది సీఎం జగన్ గురించి మాట్లాడే నైతిక హక్కు పవన్‌కు లేదు. జనసైనికులను అడిగితే పవన్ గొప్పో.. జగన్ గొప్పో చెబుతారు.రాజకీయాల్లో 1+1=0. రెండు పార్టీలు కలిసి సభ నిర్వహిస్తే ఎలా ఉండాలి?. పవన్‌తో పొత్తు ఎందుకు పెట్టుకున్నానని చంద్రబాబే ఇప్పుడు అనుకుంటున్నాడు. మీ పొత్తు ఎలాంటిదో తాడేపల్లిగూడెం సభతోనే తేలిపోయింది. రాజకీయాల్లో పవన్ ఆటలో అరటి పండులాంటి వాడు అని మంత్రి అంబటి తేల్చేశారు.

# కాంగ్రెస్ ఎంపీపై నిర్మలా సీతారామన్ ఫైర్

బెంగళూరు: బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే దేశ విభజన తథ్యమని, దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటు డిమాండ్ పెరుగుతుందని కర్ణాటక కాంగ్రెస్ ఎంపీ డికె.సురేశ్ చేసిన వ్యాఖ్యలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా ఖండించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె నిధుల కేటాయింపుపై వివిరణ ఇచ్చారు."నిధుల కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘానికి కట్టుబడి ఉంది. దాని పాత్ర అంత వరకే. ఒకవేళ నిధులు కావాలంటే రాష్ట్రాలు.. ఫైనాన్స్ కమిషన్ కు విన్నవించుకోవాల్సి ఉంటుంది. అప్పుడు నిధులు మంజూరు అవుతాయి. దక్షిణాది రాష్ట్రాలను వేరుగా పరిగణించలేము. ప్రత్యేక దేశం కావాలన్న డిమాండ్ సరైనది కాదు. అది ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుంది" అని నిర్మలా సీతారామన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అంశంపై ఇటీవల పార్లమెంట్ లో గోలగోల అయింది. డికె. సురేశ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ ' దేశాన్ని ఒక్కటిగా ఉంచాలన్నదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలుపదని' స్పష్టం చేశారు.



# టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల ఆలస్యం.. అసలు కారణం ఇదేనా..?

తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో విడుదలపై వాయిదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే మొదటి విడత అభ్యర్థులను ప్రకటించిన ఇరు పార్టీల అధినేతలు, ఆ జాబితాలో చోటు దక్కని ఆశావహులు, అసంతృప్త నేతలను బుజ్జగించే పనిలో పడ్డారు.ఇక తెలుగుదేశం పార్టీ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఒకేసారి ఎక్కువ మంది అభ్యర్థులను ప్రకటించింది. మొదటి విడతలో 94 మంది అభ్యర్థులను ప్రకటించారు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు. ఆయా స్థానాల్లో చోటు దక్కని కొంత మంది నేతలు అసంతృప్తి వ్యక్తం చేయడంతో వారిని ఉండవల్లి నివాసానికి పిలిచి సర్ధిచెప్పారు చంద్రబాబు. ఇలా చంద్రబాబు బుజ్జగించిన వారిలో అనకాపల్లి టీడీపీ ఇంచార్జి పీలా గోవింద్, తెనాలి ఇంచార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జి శంకర్ యాదవ్, పెనుగొండ ఇంచార్జి పార్ధసారధి వంటి నేతలను పిలిచి సర్ధిచెప్పి పంపించారు. ఇక కొన్నిచోట్ల టీడీపీకి కాకుండా జనసేనకు టిక్కెట్లు కేటాయించండంపైనా పసుపు పార్టీ నేతలు గుర్రుగా ఉన్నారు. ఇలా సుమారు 15 మంది ఆశావహులతో నేరుగా చంద్రబాబు మాట్లాడి ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ కోసం పనిచేయాలని సూచించి నచ్చజెప్పారు. మరికొంత మంది ఆశావహులతో కూడా చంద్రబాబు స్వయంగా మాట్లాడనున్నారు. అయితే మొదటి విడతలో తెలుగుదేశం పార్టీ 94 స్థానాలకు అభ్యర్థులు ప్రకటించింది. జనసేన 5 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అయితే బీజేపీతో పొత్తులు, సీట్ల సర్ధుబాటు కోసం తెలుగుదేశంపార్టీ ఎదురుచూస్తోంది. త్వరలోనే పొత్తులకు సంబంధించి స్పష్టత వస్తే ఏయే స్థానాలు బీజేపీకి కేటాయించాలని అనే దానిపై స్పష్టత రానుంది. బీజేపీతో పొత్తు పై స్పష్టత కోసం ఎదురుచూస్తున్న తెలుగుదేశం అప్పటివరకు మేనిఫెస్టో విడుదల కూడా వాయిదా వేయనుంది. పొత్తుపై క్లారిటీ వచ్చిన తర్వాతే మిగిలిన మిగిలిన స్థానాలు, మేనిఫెస్టోపై ప్రకటన చేయనున్నాయి రెండు పార్టీలు.ఉమ్మడి మేనిఫెస్టోకు సంబంధించి తెలుగుదేశం-జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్?లు అనేకసార్లు చర్చించారు. మేనిఫెస్టోలో ఏయే అంశాలు పొందుపరచాలనే దానిపై ఇరు పార్టీల అధినేతలు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ సూపర్



సిక్స్ పేరుతో ఆరు హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచింది. గతేడాది రాజమండ్రిలో జరిగిన మహానాడులోనే టీడీపీ అధినేత చంద్రబాబు ఈ ఆరు హామీలను మినీ మేనిఫెస్టోగా ప్రకటించారు. అప్పటి నుంచి ఆరు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు టీడీపీ నేతలు, కార్యకర్తలు.

# సంపాదకీయం

శుక్రవారం 01-03-2024

## పెద్దలసభ ఎన్నికలలో ట్విస్టులు

దేశాన్ని పదేళ్లుగా బీజేపీ పాలిస్తోంది. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలం ఉన్నా 2014, 2019 ఎన్నికల తర్వాత మిత్ర పక్షాలతో కలిసి ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతోంది. ఎన్నికల్లో ఆయా పార్టీల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కానీ.. ఇది ఫక్తు.. ఒత్తిళ్లు, స్వలాభాలు, బుజ్జగింపులతో నిండిపోవడంతో పెద్దల సభ ఎన్నికలపై పెద్ద మచ్చే వేసేసింది. తాజాగా రాజ్యసభకు ఏకగ్రీవాలు కాని మూడు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించింది దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. అయినప్పటికీ రాజ్యసభలో ఇప్పటికీ పూర్తి స్థాయి బలం లేదు. ఏదైనా చట్టం ఆమోదం పొందాలంటే బీజేపీ, ఎన్డీఏ పార్టీలే కాకుండా ఎన్డీఏ కూటమి బయటి పార్టీ సభ్యులు కూడా మద్దతు తెలిపితేనే జరుగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ భారీగా రాజ్యసభ స్థానాలు దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రాజ్యసభలో ఏ పార్టీకి ఎంత మద్దతు ఉంది.క్రాస్ ఓటింగ్, ఇండిపెండెంట్ల మద్దతు, ఆయా రాష్ట్రాల్లో సంచలన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మంగళవారం 3 రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. అయితే మొత్తం ఖాళీ కానున్న 56 స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. 41 సీట్లు ఏకగ్రీవం కాగా.. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో 15 స్థానాలకు ఎన్నికలు త్తరప్రదేశ్. ఇక్కడ అత్యధికంగా 10 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. పోరు హోరాహోరీగానే ఉంటుందని అంచనా వేసినట్టే అలానే జరిగింది. కానీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. బీజేపీ కి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ వేయడంతో ఇక్కడ అంచనా తప్పిపోయింది. దీంతో బీజేపీకి ఎమ్మెల్యేల సంఖ్యాపరంగా దక్కాల్సిన స్థానాలకంటే.. కూడా ఒకటి ఎక్కువగా కలిసివచ్చింది. ఇక్కడి మొత్తం 10 స్థానాల్లో బీజేపీ ఎనిమిది(8) స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. ప్రధాన ప్రతిపక్షం సమాజ్ వాదీ పార్టీ మూడు స్థానాలు గెలుచుకునే అవకాశం ఉన్నప్పటికీ.. బీజేపీ ప్రలోభాలు పెట్టిందనే వాదన వినిపించింది. దీనికి తగ్గట్టుగానే.. ఇక్కడ ఎస్పీ కేవలం రెండు స్థానాల విజయంతో సరిపెట్టుకుంది. ఇక, కాంగ్రెస్ పార్టీ మరో స్థానం దక్కించుకుంది. మొత్తంగా బీజేపీదే పైచేయిగా సాగింది. తమ బలానికి మించి బీజేపీ మరోఅభ్యర్థిని నిలబెట్టడం గమనార్హం. అంతేకాదు.. క్రాస్ ఓటింగును ప్రోత్సహించడం ద్వారా తన బలానికి మించి మరో స్థానాన్ని కమల నాథులు రాబట్టారు. ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాన్ని ఊహించని సీట్లను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ వ్యూహానికి అడ్డుకట్ట వేయలేక పోయింది. దీంతో బీజేపీ ఒక సీటును ఇక్కడ కైవసం చేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను దక్కించుకోగా, నాలుగో స్థానం కోసం బరిలోకి దిగిన బీజేపీ-జేడీఎస్ ఉమ్మడి అభ్యర్థి ఓటమిపాలయ్యారు. మొత్తంగా చూస్తే.. నాలుగు స్థానాలు దక్కించుకునే అవకాశాన్ని ఇక్కడ కాంగ్రెస్ వదులుకున్నట్టు అయింది. ఉత్తరాదికి-ఈశాన్యానికి అటు ఇటు ఉండే హిమాచల్ ప్రదేశ్‌లో ఒకే ఒక్క రాజ్యసభ స్థానానికి ఎన్నిక జరిగినా.. తీవ్ర ఉత్కంఠ మాత్రం కొనసాగింది. వాస్తవానికి ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఉంది. అయినప్పటికీ.. రాజ్యసభ ఎన్నికలపై పట్టు కోల్పోయిందనే వాదన వినిపిస్తోంది. అసెంబ్లీ బలాబలాలను చూస్తే.. కాంగ్రెస్‌కు 45 మంది, బీజేపీకి 25 మంది ఎమ్మెల్యేలు, మరో ముగ్గురు ఇండిపెండెంట్లు ఉన్నారు. దీంతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకు సాగి ఉంటే.. ఫలితం అనుకూలంగా వచ్చేది. కానీ, ముందు నుంచి అతిధీమా వ్యక్తం చేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీ ఓడిపోయారు. బీజేపీ అభ్యర్థి హర్ష మహాజన్ కు, ఆయనకు సమానంగా చెరో 34 ఓట్లు వచ్చాయి. దీంతో డ్రా తీయగా విజయం మహాజన్ ను వరించింది. కాంగ్రెస్ ఎమ్మెల్మేలు ముగ్గురు బీజేపీకి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ చేశారు. దీంతో తన సొంత రాష్ట్రంలో కాంగ్రెస్ పట్టు నిలుపుకోలేక పోయింది. అయితే ఏకగ్రీవం అయిన 41 స్థానాల్లో 30 సీట్లను బీజేపీ గెలుచుకుంది. ఇక 15 స్థానాల్లో బీజేపీ 10, కాంగ్రెస్ 3, సమాజ్‌వాదీ పార్టీ 2 సీట్లు సాధించాయి. ఇక హిమాచల్ ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్, ఎస్పీ ఎమ్మెల్యేలు బీజేపీకి మద్దతుగా క్రాస్ ఓటింగ్ వేశారు. ఇక కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా బీజేపీ నేతలు ఓటు వేయడం సంచలనంగా మారింది. ఇక హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన రాజ్యసభ ఎన్నికలు ఏకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్నే కూల్చే స్థాయికి చేరుకున్నాయి.రాజ్యసభలో మొత్తం సభ్యుల సంఖ్య 240. మెజారిటీ దక్కించుకోవాలంటే 121 మంది సభ్యులు అవసరం. ప్రస్తుతం రాజ్యసభలో బలాబలాలను చూస్తే 97 మంది సభ్యులు బీజేపీకి ఉన్నారు. ఇక ఎన్డీఏ పార్టీలతో కలిపి 117 ఎంపీల సంఖ్యా బలం ఉంది. పెద్దల సభలో మెజారిటీ 121 మంది సభ్యులు అవసరం కాగా ఎన్డీఏకు 117 మంది ఉండగా.. మెజారిటీకి నలుగురు సభ్యులు మాత్రమే తక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే రాజ్యసభలోనే అతిపెద్ద పార్టీగా నిలిచింది. ఇక కాంగ్రెస్ పార్టీకి 29, తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి 13 మంది, డీఎంకే 10, ఆమ్ ఆద్మీ పార్టీలకు 10 మంది, బీజేడీ 9, వైఎస్ఆర్సీపీ 9, బీఆర్ఎస్ 7, ఆర్జేడీ 6, సీపీఎం 5, ఏఐడీఎంకే 1, జేడీయూకు ఒక చొప్పున రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఎన్నికలు జరిగిన 56 సీట్లలో 41 ఏకగ్రీవం కాగా.. 15 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 56 రాజ్యసభ స్థానాల్లో బీజేపీ 30 స్థానాలను దక్కించుకుంది. అయితే ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో భాగంగా.. కర్ణాటకలో నాలుగు స్థానాల్లో మూడింటిని కాంగ్రెస్ గెలుచుకుంది. ఒక స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. అటు.. ఉత్తర్‌ప్రదేశ్‌లో మొత్తం 10 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగ్గా 8 సీట్లను బీజేపీ గెలుచుకోగా.. రెండింటిని సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకుంది. నిజానికి ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీలో బీజేపీకి సొంతంగా 7 స్థానాలు గెలుచుకునే బలం మాత్రమే ఉండగా.. ఎస్పీ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ చేయడంతో మరో స్థానాన్ని దక్కించుకుంది. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్న ఏకైక స్థానాన్ని బలం ఉన్నప్పటికీ కాంగ్రెస్ గెలవలేకపోయింది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్రులు బీజేపీకి ఓటేయడంతో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు.

# ఈ సారి మామూలుగా లేదుగా

విజయవాడ, ఫిబ్రవరి 29, ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల వేడి రాజుకుంది. దీంతో ప్రధాన పార్టీలు ప్రచారం స్పీడ్ పెంచడంతో పాటు అభ్యర్థుల విషయంలో శరవేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. వైసీపీ అధినేత జగన్ ఇటీవల ఆరు జాబితాల్లో కొన్ని నియోజకవర్గాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా.. చంద్రబాబు కూడా 94 మంది అభ్యర్థులను ప్రకటించారు. లోక్‌షభ నియోజకవర్గాల సీట్లను మాత్రం ప్రకటించలేదు. అంతర్గత చర్చల్లో పోటీ చేసే వారికి క్లారిటీ ఇచ్చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏలూరు పార్లమెంటు సీటు విషయంలో నాలుగు దశాబ్దాల రికార్డును చంద్రబాబు, జగన్ ఇద్దరూ బ్రేక్ చేయనున్నారు. ఈ సీటును రెండు పార్టీలు బీసీల్లో బలమైన యాదవ వర్గానికి కేటాయించనున్నాయి. . వైసీపీ నుంచి సిట్టింగ్ ఎంపీ కోటగిరి శ్రీధర్ ఈసారి తాను పోటీ చేయనని ముందే చెప్పడంతో జగన్ బీసీల్లో బలమైన యాదవ సామాజిక వర్గానికి చెందిన కారుమూరి సునీల్‌ను రంగంలోకి దింపారు. సునీల్ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తనయుడు కావడం విశేషం. ఆయన తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. ఈ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాదవ కమ్యూనిటీ ఓట్లే 1.60లకు పైగా ఉన్నాయి.అందుకే వైఎస్ జగన్ ఏరికోరి యాదవ సామాజికవర్గంతో పాటు ఆర్థికంగా బలమైన నేత సునీల్ కుమార్ ను రంగంలోకి దింపారన్న టాక్ జిల్లాలో బలంగా నడుస్తుంది వైసీపీ యాదవ వర్గం నేతను దింపుతుందని తెలిసిన టీడీపీ కూడా అలెర్ట్ అయ్యింది.తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాక ఈ 40 ఏళ్లలో ఏలూరు పార్లమెంటు సీటును ఆ పార్టీ ఎప్పుడూ కమ్మ వర్గానికే కేటాయిస్తూ వస్తోంది. గత ఎన్నికల్లో ఓడిన మాజీ మంత్రి మాగంటి బాబును కాదని చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండలం కంఠమనేని వారిగూడెంకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గోరుముచ్చు గోపాల్ యాదవ్‌ను రంగంలోకి దించుతోంది. గోరుముచ్చుకు ఆర్థిక వనరులు రెడీ చేసుకోవాలని అధిష్టానం క్లారిటీ ఇవ్వడంతో ఆయన ఆ పనుల్లో బిజీగా ఉన్నారు. గోపాల్ కూడా తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లోకి దిగుతున్నార. ఆయన పూర్తిగా రాజకీయాలకు కొత్త.ఏలూరు పార్లమెంటు సీటును ప్రధాన పార్టీలు బీసీలకు ఇదే ఫస్ట్ టైం. టీడీపీ 40 ఏళ్లలో కమ్మ సామాజికవర్గాన్ని దాటి వెళ్లలేదు. వైసీపీ రెండు ఎన్నికల్లోనూ ఓసీలకు ఓ సారి కాపు, మరోసారి వెలమలకు సీటు ఇచ్చింది. ప్రజారాజ్యం మాత్రం 2009లో యాదవ వర్గానికే చెందిర కొలుసు రెడ్డయ్య యాదవ్ ( కొలుసు పార్థసారథి తండ్రి)కి ఇచ్చింది. ఇక ఇప్పుడు జగన్, చంద్రబాబు ఇద్దరూ బీసీలకు ఇవ్వడం.. పైగా ఇద్దరు యాదవులే కావడంతో ఈ సారి ఏలూరు పార్లమెంటు సీటు నుంచి తొలిసారి యాదవ్ వర్గం నేత లోక్‌సభలో అడుగు పెట్టబోతున్నారు. అయితే అది ఏ పార్టీ నుంచి అన్నదే చూడాలి.హిందూపురంపై ఆసక్తిఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపురం ఎంపీ టికెట్ కోసం బీజేపీలో పోటీ నెలకొంది. ఓ వైపు సుదీర్ఘకాలం బీజేపీలోనే కొనసాగుతున్న నాయకుడు, మరోవైపు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసే స్వామిజీ ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏపీ బిజెపి ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పరిపూర్ణానంద స్వామిజీ హిందూపురం నుంచి పోటీ చేయడానికి సన్నద్ధమవుతుండటంతో.. హిందూపురం ఎంపీ సీటు ఆసక్తికరంగా మారింది.ఏపీ బీజేపీలో సామాన్య కార్యకర్త నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడి వరకు ఎదిగిన విష్ణువర్ధన్ రెడ్డి హిందూపురం బీజేపీ ఎంపీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. హిందూపురం స్థానికుడైన తాను బీజేపీ ఎంపీ టికెట్ ఆశిస్తున్నానని తెలిపారు. 30 ఏళ్లుగా బీజేపీలో ఉంటున్న తనకు ఎంపీ టికెట్ ఇస్తే గెలిచి చూపిస్తానంటున్నారు. పరిపూర్ణానంద స్వామి టికెట్ ఆశించడంలో ఎలాంటి తప్పులేదన్నారు.హిందుస్థాన్‌కు మోదీజీ.. హిందూపురానికి స్వామిజీ అంటూ పరిపూర్ణానంద స్వామి కూడా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక స్వామిజీ ఎంపీ అయితే అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తానంటున్నారు పరిపూర్ణానంద. తనకు టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇలా హిందూపురం ఎంపీ సీటు కోసం ఓ వైపు బీజేపీ నాయకుడు, మరోవైపు స్వామిజీ పోటీపడుతుండటంతో.. బీజేపీ అధినాయకత్వం ఎవరి వైపు మొగ్గుచూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## అమ్మ సెంటిమెంట్ లో భువనేశ్వరి



తిరుపతి, ఫిబ్రవరి 29, నారా భువనేశ్వరి...ఎన్టీఆర్ కుమార్తెగానే కాదు.. టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి. లోకేష్ తల్లి.. అంతకు మించి బాలకృష్ణ సోదరి.. బ్రాహ్మణి అత్తగారు.. అవే ఆమెకు ఇప్పటి వరకూ ఉన్న ట్యాగ్‌లైన్లు. కేవలం వ్యాపారాలకే పరిమితమయ్యే వారు. ఏనాడూ రాజకీయాల జోలికి వచ్చేవారు. తన తండ్రి ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కానీ, భర్త చంద్రబాబు పథ్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా ఏనాడూ ఆమె రాజకీయాల జోలికి రాలేదు. అసలు పాలిటిక్స్ గురించి ఆమెకు తెలియదనే అనుకున్నారంతా. ఎందుకంటే ఎప్పుడూ బయటకు వచ్చే మహిళ కాదు. కేవలం కుటుంబ పరమైన బాధ్యతలను నిర్వహించే ఒక మహిళగా ఆమెకు గుర్తింపు ఉంది. . అంతేకాదు హెరిటేజ్ ఫుడ్స్ ను సమర్థవంతంగా నడిపిన పారిశ్రామికవేత్తగా కూడా ఆమెకు పేరుంది. హెరిటేజ్ సంస్థలను కొన్నేళ్లుగా చూసుకుంటున్నా ఆమె ఎప్పుడూ ఏపీ రాజకీయాల జోలికి రాలేదు. 2014 నుంచి 2019 వరకూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆమె అప్పుడప్పుడు సీఎం నివాసానికి వచ్చి వెళ్లారు తప్ప పూర్తి కాలం విజయవాడలోనూ ఉండింది లేదు. ఒకరకంగా చెప్పాలంటే భువనేశ్వరికి రాజకీయాలంటే ఆమెకు గిట్టదనే అనుకోవాలి. తన సోదరి పురంద్రీశ్వరి వేర్వేరు పార్టీల్లో కీలక పదవుల్లో ఉన్నప్పటికీ ఆమెను ఒక సోదరిగానే చూశారు తప్ప రాజకీయ చర్చలు కూడా ఎప్పుడూ జరిపింది లేదు. అలాంటి పురంద్రీశ్వరి గత ఏడాది కాలంగా ఏపీ రాజకీయాల్లో తిరుగుతున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కుప్పం బాధ్యతలను మాత్రం ఆమె చూసుకుంటారు. కేవలం కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు తరుపున ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తుంటారు. చంద్రబాబు టీడీపీ అధినేతగా రాష్ట్రమంతటా పర్యటించాల్సి రావడంతో భువనేశ్వరి కుప్పంలో చంద్రబాబు గెలుపు కోసం శ్రమిస్తూ వచ్చారు. కుప్పం నియోజకవర్గాన్ని తన అత్తవారిల్లుగా భావించి దానినే కార్యక్షేత్రంగా చేసుకుని ఎన్నికల సమయంలోనే ఆమె ప్రచారం చేస్తూ వస్తున్నారు. అమరావతిలో రాజధాని రైతుల ఆందోళనలకు మాత్రం చంద్రబాబుకు తోడుగా వచ్చి మద్దతుగా నిలిచారు. అంతకు మించి టీడీపీతో ఆమెకు ప్రత్యక్ష సంబంధం ఏదీలేదనే చెప్పాల్సి ఉంటుంది. ఏడాది నుంచి... కానీ స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు అరెస్టయిన నాటి నుంచి భువనేశ్వరి ఒక రకంగా టీడీపీలో యాక్టివ్ అయ్యారు. ఎలాగంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ వస్తున్నారు. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కోస్తాంధ్ర, రాయలసీమ ఇలా ఒక్కటేమిటి అన్ని జిల్లాల్లో భువనేశ్వరి పర్యటిస్తున్నారు. ఒకరకంగా పార్టీ కోసమే కాకుండా తన భర్త చంద్రబాబు, కుమారుడు లోకేష్ రాజకీయాలకు ఆమెకు అండగా నిలుస్తున్నారు. మదర్ సెంటిమెంట్ తోనూ, ఫ్యామిలీ అటాచ్‌మెంట్ కోసం ఆమె ఈసారి టీడీపీ ఎలాగైనా అధికారంలోకి రావాలని గట్టిగానే శ్రమిస్తున్నారు. మరి భువనేశ్వరి ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందన్నది చూడాల్సి ఉంది.

## నెల్లిమర్లలలో బలమైన నేతలు

విజయనగరం, ఫిబ్రవరి 29, విజయనగరం జిల్లాలో జనసేన పార్టీ పోటీ చేస్తున్న ఏకైక నియోజకవర్గం నెల్లిమర్ల. ఇక్కడి నుంచి లోకం మాధవి పోటీ చేయబోతోంది. తొలి జాబితాలోనే ఆమె సీటు దక్కించుకున్నారు. వైసీపీ నుంచి ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధపడుతున్నారు. వైసీపీ వర్సెస్ జనసేన పోటీ ఆసక్తికరంగా, హోరాహోరీగా ఉండబోతోందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సిటింగ్ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఇక్కడి నుంచి రెండుసార్లు విజయం సాధించారు. 2019 ఎన్నికల్లోనూ జనసేన పార్టీ నుంచి బరిలోకి దిగిన ఆమె 4.4 శాతంతో 7,633 ఓట్లను సాధించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పతివాడ నారాయణస్వామి నాయుడు 38.3 శాతంతో 66,207 ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన బడ్డుకొండ అప్పలనాయుడు 54.6 శాతంతో 94,528 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. ఇప్పుడు జనసేన, టీడీపీ కూటమిగా బరిలోకి దిగుతుండడంతో పోటీ ఆసక్తిగా మారింది. వైసీపీ నుంచి పోటీ చేస్తున్న బడ్డుకొండ అప్పలనాయుడు, జనసేన నుంచి పోటీ చేస్తున్న లోకం మాధవికి అంతర్గత పోరు తప్పడం లేదు. బడ్డుకొండ అప్పలనాయుడుకు ఇక్కడ స్థానిక నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బొత్స లక్ష్మణరావు ఇక్కడ నుంచి పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఎమ్మెల్యేకు సమాంతరంగా ఆయన మరోవర్గాన్ని ఇక్కడ నడుపుతూ వస్తున్నారు. ద్వితీయ శ్రేణి నేతలు ఎమ్మెల్యే పట్ల అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారమూ జరుగుతోంది. ఈ ఇబ్బందులను సిటింగ్ ఎమ్మెల్యే పరిష్కరించుకుని ఎన్నికల బరిలోకి దిగాల్సి ఉంది. జనసేన నుంచి పోటీ చేస్తున్న లోకం మాధవి కూడా ఇబ్బందులు ఉన్నాయి. జనసేనలో ఆమెకు ఇబ్బందులు లేవు. మాధవి భర్తకు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు మధ్య మంచి అనుబంధం ఉంది. ఈ నేపథ్యంలోనే ఆమె తొలి విడతలో సీటు దక్కించుకోగలిగారు. కానీ, టీడీపీ నుంచి ఇక్కడ సీటు ఆశించి భంగపడిన నేతలు ఆమెకు ఎంత వరకు సహకారాన్ని అందిస్తారన్న దానిపై ఆసక్తి నెలకొంది. టీడీపీ ఇన్‌చార్జ్‌గా మొన్నటి వరకు ఉన్న కర్రోతు బంగార్రాజు జనసేనకు టికెట్ కేటాయించడంతో ఆయన అసంతృప్తితో రగిలిపోతున్నారు. గతంలో అనేకసార్లు ఇక్కడ ఎమ్మెల్యేగా పని చేసిన పతివాడ నారాయణస్వామి నాయుడు ఈమెకు ఎంత వరకు సహకారాన్ని అందిస్తారన్నది చూడాల్సి ఉంది. వీరిని సంతృప్తి పరిచి ఎన్నికల క్షేత్రంలో తనకు అనుకూలంగా పని చేసేలా చూడాల్సిన అవసరం మాధవికి ఏర్పడింది.

## జనసేనలోకి సుబ్బారాయుడు..

ఏలూరు, ఫిబ్రవరి 29 మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జనసేన పార్టీలో చేరారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం-జనసేన కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పవన్ ఆయనకు సూచించారు. సీనియర్ నాయకుడి చేరికతో జిల్లాలో జనసేన బలోపేతమవుతుందన్నారు. ఆయన అనుభవాన్ని పార్టీ ఉపయోగించుకుంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. భూమి గుండ్రంగా ఉంటుందన్న చందంగా మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్ని పార్టీలు తిరిగి మళ్లీ జనసేనలో చేరారు. నాలుగు రోజుల క్రితమే పవన్ వెంట నడుస్తానని ప్రకటించిన కొత్తపల్లి సుబ్బారాయుడు.. రాజకీయంగా ఎంతో అనుభవజ్ఞుడైన సుబ్బారాయుడు సేవలను పార్టీ అన్ని విధాల వినియోగించుకుంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆయన రాకతో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. గెలుపు కూటమికి అందరూ సహకరించాలని పవన్ కోరారు. తెలుగుదేశంపార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన సుబ్బారాయుడు..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు కేబినెట్ లో విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించారు. ఆయన తెలుగుదేశంలో ఉన్నప్పుడు జిల్లా మొత్తం ప్రభావం చూపారు. పశ్చిమ గోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీకి పెద్దదిక్కుగా వ్యవహరించారు. కాపు సామాజిక వర్గానికి చెందిన కొత్తపల్లి సుబ్బారాయుడు..... 2009లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యంపార్టీలో చేరి కీలకంగా వ్యవహరించారు. అనంతరం ఆ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడంతో బయటకు వచ్చిన ఆయన ఆ తర్వాత వైసీపలో చేరి జగన్ వెంట నడిచారు. కొద్దిరోజులుగా వైసీపీకి దూరంగా ఉంటున్న ఆయన జనసేనలో చేరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చడంతోనే ఆ పార్టీలో చేరినట్లు కొత్తపల్లి సుబ్బారాయుడుతెలిపారు.సొంత ప్రయోజనాలు ఆశించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. సొంత డబ్బులతో కౌలు రైతులకు ఆర్థిక సాయం చేశారని గుర్తు చేశారు. అమరావతి విషయంలోనూ పవన్ గొప్ప పోరాటం చేశారనీ, ప్రత్యేక హోదా, రైల్వే జోన్ కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. పవన్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడినై ఆ పార్టీలో చేరానని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీతో రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన 1989, 1994, 1999, 2004లో టీడీపీ తరుపున వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. హ్యాట్రిక్ విజయాలతో దూసుకుపోయిన ఆయనకు చంద్రబాబు మంత్రివర్గంలో చోటు కల్పించారు. ఆ తర్వాత 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరిన ఆయన.. నాటి ఎన్నికల్లో పోటీ చేసి తొలిసారి ఓటమి పాలయ్యారు. అనంతరం 2014లో తిరిగి టీడీపీలోకి వచ్చిన కొత్తపల్లి సుబ్బారాయుడు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ గానూ పనిచేశారు. ఇక 2019లో వైసీపీలో చేరారు. అయితే స్థానిక ఎమ్మెల్యే ప్రసాదరాజుతో విభేదాలు తలెత్తడంతో ఆయన వైసీపీని వీడారు. ప్రస్తుతం జనసేనలో చేరిన ఆయన నర్సాపురం టిక్కెట్ ఆశిస్తున్నారు. అయితే ఆయన ముందుగా టీడీపీలోనే చేరదామనుకున్నా...పొత్తులో భాగంగా ఈ సీటు జనసేనకు రావచ్చనే అంచనాలతో పవన్ చెంతకు చేరారు. అయితే నర్సాపురం టిక్కెట్ కోసం ఇప్పటికే టీడీపీ, జనసేన నుంచి మాధవనాయుడు, బొమ్మిడి నాయకర్ పోటీపడుతున్నారు.ఎన్నారై కొవ్వలి నాయుడు కూడా రేసులో ఉన్నారు. తాజాగా సుబ్బారాయుడు ఎంట్రీతో మరింత రంజుగా మారింది.

## రెండు ఎంపీలపై క్లారిటీ

విజయవాడ, ఫిబ్రవరి 29, నెల్లూరు, కర్నూలు లోక్‌సభ స్థానాల అభ్యర్థులకు సంబంధించి వైఎస్ఆర్సీపీ ఓ క్లారిటీకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయా స్థానాలలో కొత్తవారిని బరిలో దింపే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ తరుపున నెల్లూరు లోక్‌సభ స్థానానికి ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడు శరత్ చంద్రారెడ్డిని బరిలో దించాలని వైసీపీ అధిష్టానం ఆలోచిస్తోంది. అరబిందో ఫార్మా డైరెక్టర్‌గా ప్రస్తుతం శరత్‌చంద్రారెడ్డి కొనసాగుతున్నారు. అయితే నెల్లూరు వైసీపీ సీనియర్ లీడర్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో శరత్ చంద్రారెడ్డిని బరిలోకి దింపాలని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు సమచారం. మరోవైపు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డి నిందితునిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఎంపీ టికెట్ ఇవ్వాలా లేదా వేరేవారిని ఎవరైనా బరిలో నిలపాలా అనే దానిపైనా కూడా వైసీపీ పార్టీలో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్టీ మీద అసంతృప్తితో ఎంపీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి త్వరలోనే సైకిల్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. ఇప్పటికే టీడీపీ నేతలు ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఒకట్రెండు రోజుల్లో ఆయన టీడీపీలో చేరతారనే ప్రచారం జరుగుతోంది.ఇదే సమయంలో కర్నూలు ఎంపీ అభ్యర్థిగా ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్‌ను బరిలో నిలపాలని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు సమాచారం. ఇంతియాజ్ అహ్మద్ ప్రస్తుతం సెర్ప్ సీఈవోగా, సీసీఎల్ఏ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. టికెట్ ఖరారయ్యే పక్షంలో ఆయన తన పదవికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. దీనిపైనా ఒకట్రెండు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉందని వైసీపీ వర్గాలు చెబుతున్నారు.అయితే కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జిగా ఇటీవల మంత్రి గుమ్మనూరు జయరాంను వైసీపీ అధిష్టానం నియమించింది. ఆలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన.. మరోసారి అసెంబ్లీకి పోటీ చేయాలని భావించారు. కానీ అధిష్టానం మాత్రం ఆయన్ని లోక్‌సభ బరిలో నిలపాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో పార్టీ మీద అసంతృప్తితో ఉన్న గుమ్మనూరు జయరాం అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. త్వరలోనే ఈయన కూడా టీడీపీలో చేరతారనే ప్రచారం జరుగుతోంది. టీడీపీలో చేరి ఆలూరు లేదా గుంతకల్లు స్థానం నుంచి పోటీ చేయాలని జయరాం భావిస్తున్నట్లు తెలిసింది.

## రాజంపేట నుంచి నల్లారి

కడప, ఫిబ్రవరి 29,మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పదేళ్ల గ్యాప్ తర్వాత తన లక్‌ను పొలిటికల్‌గా పరీక్షించుకోనున్నారు. ఈసారి ఆయన రాజంపేట నుంచి బరిలోకి దిగనున్నారు. బీజేపీలో ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చివరి ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన రాష్ట్ర విభజన ఎట్టిపరిస్థితుల్లో జరగదని చెప్పుకొచ్చారు. ఆఖరి బాల్ ఉందంటూ ఏపీ ప్రజలకు ఎప్పటికప్పుడు చెబుతూ వచ్చారు. అయితే రాష్ట్ర విభజన జరగడంతో ఆయన సొంత పార్టీ పెట్టుకున్నారు. సమైక్యాంధ్ర పార్టీ పేరుతో అభ్యర్థులను బరిలోకి దింపినా ఆయన మాత్రం పోటీకి దూరంగా ఉన్నారు. పీలేరులో తప్పించి ఎక్కడా ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా దక్కలేదు. . తర్వాత కొంతకాలం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయన సోదరుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాత్రం 2018 ప్రాంతంలో టీడీపీలో చేరారు. అయితే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఏపీకి కూడా పెద్దగా రాలేదు. పూర్తిగా హైదరాబాద్ కు మాత్రమే పరిమితమయ్యారు. తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరినా అక్కడ కూడా యాక్టివ్ గా లేరు. ఏదో ఉన్నామంటే ఉన్నారని పించారు.

కానీ ఉన్నట్లుండి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ ఇక దేశంలో అధికారంలోకి రాలేదని భావించిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీలో చేరిన తర్వాత అప్పుడప్పుడు కొద్దిగా కనిపిస్తూ తాను యాక్టివ్ గానే ఉన్నారని అనిపించుకుంటున్నారు కేంద్ర మంత్రివర్గంలో... 2009లో పోటీ చేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆ తర్వాత ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉన్నారు. అయితే ఇప్పుడు మరోసారి ప్రత్యక్ష ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. అయితే ఇందులో నల్లారికి రెండు ప్రయోజనాలున్నాయి. ఒకటి దాదాపు దశాబ్దకాలంగా పదవులకు దూరంగా ఉన్నారు. మరోసారి రాజకీయంగా యాక్టివ్ కావాలని నిర్ణయించుకున్నారు. బీజేపీ ఎటూ అధికారంలోకి రావడం గ్యారంటీ అని భావిస్తున్న తరుణంలో తాను రాజంపేట నుంచి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయితే మాజీ ముఖ్యమంత్రిగా తనకు ప్రాధాన్యత ఉంటుందని, కేంద్ర మంత్రి పదవి లభిస్తుందన్న ఆలోచనలో ఆయన ఉన్నారు. అందుకే ఆయన ఈసారి పోటీకి సిద్ధమయినట్లు తెలిసింది. ఈసారి టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు కూడా ఉండటంతో గెలుపు కూడా పెద్ద కష్టం కాదని అంచనా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వేసుకుంటున్నారు. తన గెలుపు, కేంద్ర మంత్రి పదవిని కాసేపు పక్కన పెట్టినా, తన చిరకాల ప్రత్యర్థిపై పగ తీర్చుకునేందుకు ఇదే మంచి సమయమని ఆయన భావిస్తున్నట్లు తెలియవచ్చింది. రాజంపేట పార్లమెంటు నుంచి తన ప్రత్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిధున్ రెడ్డిని ఓడించే ఛాన్స్ తనకే దక్కుతుందన్న ఆశతోనూ ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం నుంచి 2014, 2019 ఎన్నికల్లో మిధున్ రెడ్డి విజయం సాధించారు. ఈసారి అతనిని ఓడించి తన చిరకాల ప్రత్యర్థిని దెబ్బకొట్టాలన్న కసితో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే రాజంపేట నుంచి ఆయన పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది.

# ఒక్కరోజుకే ఆగిపోయిన కృష్ణానీరు

తిరుపతి, ఫిబ్రవరి 29, సీఎం జగన్ మోహన్ రెడ్డి హంద్రీనీవా కాలువ దగ్గర ప్రత్యేక పూజలు చేసి? కృష్ణా జలాలను కుప్పంకి తరలించారు. ఇలా తమ ప్రభుత్వం మాత్రమే చేసిందని తెలిపారు. ఇచ్చిన హామీని సీఎం జగన్ నిలబెట్టుకున్నారని వైసీపీ నేతలు, శ్రేణులూ నిన్నంతా సంబరాలు చేశారు. సొంత నియోజకవర్గమైనా, కుప్పంలో చంద్రబాబు చేసిందేమీ లేదనీ, తాము మాత్రం కుప్పంకి అన్నీ చేస్తున్నామని సీఎం జగన్ అన్నారు. తీరా చూస్తే.. కాలువను ప్రారంభించిన 24 గంటల్లోనే హంద్రీనీవా కాలువలో నీళ్లు ఆగిపోయాయి.ఏర్పాటు చేసిన గేట్లను తొలగించేశారు అధికారులు. కాలువలో నీరు లేకపోవడంతో.. అందులోకి దిగిన టీడీపీ నాయకులు ఆందోళనకు దిగారు. ఇదేనా ఎన్నికల వాగ్దానం? ఇదేనా సీఎం జగన్ హామీ అంటూ ఆందోళన చేపట్టారు.హంద్రీనీవా నీటి వ్యవహారం టీడీపీ ? వైసీపీలకు రాజకీయ ఆయుధంగా మారింది. కుప్పంకు నీళ్లు ఇచ్చిన క్రెడిట్ తమదేనంటున్న వైసీపీ, వైసీపీ ది షోఅప్ అంటున్న టీడీపీ. ఇలా రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తాజాగా కుప్పంలో పర్యటించిన సీఎం హంద్రీనీవా నీటిని కుప్పంకు అందించడంతో హంద్రీనీవా ఇష్యూ హాట్ టాపిక్ గా మారిపోయింది.కాలువలో నీరు లేవని చెప్పేందుకు తామే నిదర్శనం అని వారు అంటున్నారు. కాలువలోనే తాము కూర్చున్నామనీ, ఇంతకంటే రుజువు ఏం కావాలని వారు అంటున్నారు. దీనిపై అధికారులు వివరణ ఇవ్వట్లేదు. ఎందుకు గేట్లను తొలగించారో, ఎందుకు నీటి విడుదలను ఆపేశారో స్పష్టం చెయ్యలేదు. ఒక్కరోజులోనే ఇలా జరగడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ మాత్రం దానికి ఇంత హంగామా చెయ్యాలా? భారీగా ఏర్పాట్లు చేసి, ఈ కార్యక్రమాన్ని ఎందుకు ప్రారంభించారని టీడీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఎన్నికల స్టంట్ అని అంటున్నారు. ప్రభుత్వం దీనిపై స్పందిస్తే గానీ ఎందుకు నీరు ఆపేసిందీ తెలిసే అవకాశం లేదు,672 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలం నుంచి కృష్ణమ్మను కుప్పంకు తీసుకొచ్చామన్నారు సీఎం వైఎస్ జగన్. కుప్పంకు నీళ్లు ఇచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా మన్నారు. 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా మూడు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఎందుకు కుప్పంకు నీళ్లు తీసుకుని రాలేదని ప్రశ్నించడంతో ఇష్యూ పొలిటికల్ టర్న్ తీసుకుంది. ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన సందర్భమన్న సీఎం ఎంతో గర్వపడుతున్నా నన్నారు. లాభాలు ఉన్న పనులే చంద్రబాబు చేశారని ఇది వరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానన్నారు. మరో రెండు రిజర్వాయర్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టామని సీఎం జగన్ తెలిపారు..కుప్పంలో ఒక టిఎంసి సామర్థ్యంతో రెండు రిజర్వాయర్లను రూ. 535 కోట్ల రూపాయలతో నిర్మిస్తామన్నారు. అదనంగా మరో 5 వేల ఎకరాలకు సాగు నీరు లభిస్తుందని, 35 ఏళ్లుగా ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా, మూడు సార్లు సీఎంగా ఎన్నికైన చంద్రబాబు ఎందుకు కుప్పం బ్రాంచ్ కెనాల్ పూర్తి చేయలేక పోయారని సీఎం ప్రశ్నించారు. కుప్పంకే ప్రయోజనం లేని నాయకుడు వల్ల రాష్ట్రానికి ఏమి ప్రయోజనం జరుగుతుందన్న సీఎం. తనకు భారీ వాటాలు ఇచ్చే వారికే ఈ ప్రాజెక్ట్ పనులు ఇవ్వాలని చంద్రబాబు ఆలోచన చేశాడన్నారు. ఎంతో చిత్తశుద్దితో ఈ పనులు మేము పూర్తి చేశామన్నారు సీఎం జగన్.ఇక కుప్పంలో సీఎం జగన్ వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ కౌంటర్ అటాక్ ఇస్తోంది. కుప్పంకు హంద్రీనీవా క్రెడిట్ తమాడేనంటున్న వైసీపీపై మండిపడుతోంది. కుప్పంకు హంద్రీనీవా జలాలు నేనే తెచ్చా అంటూ ప్రజలకు బూటకపు మాటలతో మోసం చేయవద్దని సీఎంకు కౌంటర్ ఇచ్చారు టీడీపీ నేతలు. టీడీపీ ప్రభుత్వంలో వందల కిలోమీటర్లు కాలువ తవ్వి కుప్పంకు జల నిధిని అందించే ప్రయత్నం చంద్రబాబు చేశారన్నారు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో 30 కిలోమీటర్లు కూడా కాలువ తవ్వలేక పోయారని ఆరోపించారు టీడీపీ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి.పోలవరం ప్రాజెక్టును విస్మరించి కుప్పంకు నీళ్లు తీసుకురావడం సాధ్యమా అని ప్రశ్నించిన అమర్ ఎన్నికలు దగ్గరవుతున్న వేళ మాటల గారడీ చెయ్యొద్దన్నారు. జగన్ రెడ్డి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కుప్పం అభివృద్ధి పేపర్ ప్రకటనకే పరిమితం అయ్యిందన్నారు. సీఎంగా చంద్రబాబు పులివెందులకు సైతం నీళ్ళు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకున్నారని గుర్తు చేశారు. ఇరిగేషన్ శాఖపై అవగాహన లేక ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారన్నా మాజీ మంత్రి వైఫల్యాలను జనం మీద రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఐదేళ్లపాటు రివర్స్ గేర్ లో నడిచిన వైసీపీ సర్కార్ పర్యవసానంగా జగన్ కు రిటర్న్ గిఫ్ట్ కు కుప్పం ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు.

## రుషికొండ భవనాలను ప్రారంభించిన మంత్రి రోజా

విశాఖ,రుషికొండపై నిర్మించిన భవనాలను మంత్రి రోజా వైవి సుబ్బరెడ్డి ప్రారంభించారు. దాదాపు రూ.450 కోట్లుతో నిర్మించిన 4 బ్లాకులు వేంగి,కలింగ,గజపతి,విజయనగర భవనాలు ప్రారంభించారు. పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా చేతులమీదుగా కార్యక్రమాలు జరిగాయి. అధికారులు, పార్టీ నాయకులకు మాత్రమే ఆహ్వానాలు అందాయి. కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదం చెలరేగిన మంటలు

నంద్యాల ,నంద్యాలలోని పొగాకు కంపెనీ సమీపంలో ఉన్న ఓ పాత ఇనుప సామాన్ల షాపులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్రమాదవశాత్తు జరిగినదా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన ప్రారంభం

చిత్తూరు ,చౌడేపల్లి మండలం ,దిగువ పల్లిలో వెలసిన ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం లో మాఘమాసం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే లక్ష కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని ఆలయ ధర్మ కర్తల మండలి చైర్మన్ వి.నాగరాజ రెడ్డి ఈ.ఓ.చంద్రమౌళి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు లక్ష కుంకుమార్చన పూజ కార్యక్రమంలో163 దంపతులు పాల్గొన్నారని ఆలయ ఈవో తెలిపారు.

## తిరుపతి నుంచే కాంగ్రెస్ ఆందోళన

తిరుపతి, ఫిబ్రవరి 29అనంతపురం సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఒక అద్భుత పథకం ప్రకటించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అది రూ.5 వేల రూపాయలు అర్హులైన మహిళలకు అందే పథకమని చెప్పారు. ఆ ఇంటి మహిళ అకౌంట్ లోనే డబ్బు క్రెడిట్ అవుతుందని అన్నారు. ఇందిరమ్మ అభయం అనే ఈ పథకం ద్వారా డబ్బు ఇంటిని బాగా చూసుకునే మహిళలకే దక్కుతాయని చెప్పారు. అందుకే ఆ సొమ్మును వారి చేతుల్లోనే పెడుతున్నాం. రాజశేఖరరెడ్డి ఒక చేత్తో సంక్షేమం, ఒక చేత్తో అభివృద్ధి అందించారు కనుకనే అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. ఏపీ కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ షర్మిల విలేకరుల సమావేశం నిర్వహించారు.ప్రత్యేక హోదా డిక్లరేషన్ 1న జరిగే తిరుపతి సభలో ప్రకటించనున్నాం. ప్రత్యేక హోదా అంశాన్ని అందరూ అధికారం కోసమే వాడుకున్నారు. మోదీ పదేళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన అదే తిరుపతి లోని అదే మైదానంలో మేం డిక్లరేషన్ ఇస్తున్నాం. ప్రత్యేక హోదా తెచ్చుకోవడంలో విఫలం అయ్యారు కాబట్టి రాష్ట్రానికి ఏమీ రాలేదు. ఆంధ్ర ప్రజల హక్కు ప్రత్యేక హోదా.. గత ఎన్నికల్లో 1.18 శాతం ఓటు షేరు ఉన్నా.. ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది కనుకనే నేను చేరాను. ఆ మూడు పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ప్రత్యేక హోదా రాదు. ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీలు, విశాఖ ఉక్కు, రాజధాని కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి.ఏపీకి బీజేపీ ఒక్క మేలు కూడా చేయలేదు. రాష్ట్రంలో పాలకపక్షం, ప్రతిపక్షం మోదీకి ఊడిగం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలను మోదీకి బానిసలను చేస్తున్నారు. ఉత్తరాఖండ్ లో ప్రత్యేక హోదా కారణంగా 2000 పరిశ్రమలు వచ్చాయి. 972 కిలోమీట్ల సముద్ర తీరం ఉన్న మన రాష్ట్రంలో పది పరిశ్రమలు కూడా రాలేదు. ఇలాగే కొనసాగితే యువతే లేని రాష్ట్రంగా మన రాష్ట్రం తయారవుతుంది. ఏపీపీఎస్సీ ద్వారా మూడు వేలు కూడా లేవు. ఏపీలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా పోయింది. ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామాలు చేద్దాం అన్నారు.. ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారు" వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.

## శరణాగతితోనే సాక్షాత్కారం !

తిరుమల,ఫిబ్రవరి29 : సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి ఉండాలని కోరుకుంటాడు. భక్తితో తనను శరణు వేడుకున్న వారికి అండగా ఉంటానని చెబుతాడు. మన పురాణాలు, ఉపనిశత్తులు, అన్నీ ఇదే చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయిన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్వాన్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. ఇందులో ఏ దేవుడు గొప్ప అన్నది లేదు. అంతా సమానమే. అంతేకాని విష్ణువు, శివుడు వేరని మాత్రం కాదు. ఒకే భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్వాలుగా కనిపిస్తాడు.

## పవన్ కళ్యాణ్ కు ముద్రగడ లేఖ



కిర్లంపూడి ,పవన్ కళ్యాణ్ కు కాపు ఉద్యమనేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం లేఖ రాసారు. 2019 ఎన్నికల ముందు కవాతు సందర్భంగా కిర్లంపూడి వస్తానని కబురు పంపారు. అయోధ్య వెళ్లి వచ్చిన తర్వాత కిర్లంపూడి వస్తానని మరొకసారి కబురు పంపారు. ఎటువంటి కోరికలు లేకుండా మీతో కలుస్తానని చెప్పాను. అన్ని వర్గాలకు న్యాయం జరగడం కోసం పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేయాలని ఎటువంటి ఫలితం ఆశించకుండా సేవా మీతో చేయించాలని అనుకున్నాను. మన ఇద్దరి కలయిక జరగాలని యావత్ జాతి బలంగా కోరుకున్నారు. వారందరి కోరిక మేరకు నా గతం, నా బాధలు, అవమానాలు, ఆశయాలు, కోరికలు అన్ని మరచి మీతో ప్రయాణం చేయడానికి సిద్ధపడ్డాను. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ వరవడి తీసుకురావాలని చాలా బలంగా ప్రయత్నం చేద్దామని ఆశించాను. మీరు కూడా అదే ఆలోచనలో ఉన్నారని నమ్మాను, కానీ దురదృష్టవశాత్తు నాకు ఆ అవకాశం మీరు ఇవ్వలేదు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు టిడిపి క్యాడర్ మొత్తం బయటికి రావడానికి భయపడి ఇంటికే పరిమితమయ్యారు. అటువంటి కష్ట కాలంలో మీరు జైలుకు వెళ్లి వారికి భరోసా ఇవ్వడం అన్నది సామాన్య విషయం కాదు. చంద్రబాబు పరపతి విపరీతంగా పెరగడానికి ఎవరు ఎన్ని చెప్పినా మీరే కారకులని బల్లగుద్ది చెప్పగలను. ఏపీ ప్రజలు ఇంచుమించుగా అందరూ మిమ్మల్ని ఉన్నత స్థానంలో చూడాలని తహతహలాడారు. మీలాగా గ్లామర్ ఉన్నవాడిని కాకపోవడం ప్రజలలో పరపతి లేని వాడిని మీరు భావించడం వల్ల మీ దృష్టిలో నేను లాస్ట్ గ్రేడ్ వ్యక్తిగా ఉన్నాను. నేను తుప్పు పెట్టిన ఇనుము లాంటి వాడినిగా గుర్తింపబడడం, మీరు మా ఇంటికి వస్తానని చెప్పించి రాలేకపోయారు. మీ నిర్ణయాలు మీ చేతుల్లో ఉండవు కదా మీరు ఎన్నో చోట్ల పర్మిషన్ తీసుకోవాలి. మీ పార్టీ పోటీ చేసే 24 మంది కోసం నా అవసరం రాదు రాకూడదని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానండి. ఆల్ ది బెస్ట్ పవన్ కళ్యాణ్ అని ముద్రగడ ముగించారు.

## వైకాపాలో చేరుతున్నా మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి

కడప,నేను మీ అనుమతితో వైసిపి లో చేరడానికి సిద్ధమైయ్యాను. నాలుగేళ్ళుగా రాజకీయాలకు దూరంగా ఉన్నాను. మళ్ళీ రాజకీయాలలోకి రావాలని నా వర్గం కోరుకుంటుందని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డిఅన్నారు.తన వర్గీయుల ఆత్మీయ సమావేశంలో సతీష్ రెడ్డి మాట్లాడారు. నేను రాజకీయాలలోకి వచ్చిన దగ్గరనుంచి 2020 వరకు టిడిపి కి ఎనలేని కృషి చేశా. టిడిపి నా కుటుంబం అనుకున్నా.. కాని నాలుగేళ్ళ రాజకీయాలకు దూరంగా ఉన్న నన్ను పట్టించుకోలేదు. నేను నమ్మిన నాయకుడు , ఆయన కుమారుడు నన్ను కొందరితో లాలూచి పడ్డానని అవమానించారు. ప్రాణమైనా ఇవ్వడానికి సిద్దపడ్డ నన్ను వైయస్ కుటుంబంతో లాలూచి పడ్డానని అన్నారు. ఇంత అవమానించిన తరువాత ఆపార్టీలో ఉండటం సరికాదనే ఆరోజు రాజీమామా చేశాను. నాకోసం నాతో టిడిపిలో కలిసి తిరిగిన పెద్ద నేతలు చంద్రబాబును అడిగినా ఆయన పట్టించుకోలేదు. కాని నాలుగురోజుల నుంచి పరిస్దితులు మారాయి.సియం జగన్ తనవారిని నావద్దకు పంపంచి నన్ను ఆహ్వానించడం ఎంతో ఆనందంగా అనిపించింది. నేను ఎవరితో పోరాడానో వారు నాకు స్నేహ హస్తం ఇచ్చారు. నేను ఎరికోసమైతే ప్రాణాలు ఇవ్వడానికి సిద్దపడ్డానో ఆయన నన్ను పట్టించుకోలేదు. సియం తన వారిని పంపింన తరువాత టిడిపి వారు వచ్చారు. నాలుగేళ్ళుగా నేను టిడిపి వారికి కనబడలేదు. ఇప్పుడు మీరే చెప్పండి నేను ఎవరివైపు పోవాలో. ప్రతి గ్రామంలో మన అందరి గౌరవాలు నిలబడే విధంగా వైసిపిలో చేరడానికి ముందుకు వెళదాము. రాబోయే కాలంలో ఏ రకంగా అయితే తెలుగుదేశం పార్టీకి గడిచిన 25 సంవత్సరాలుగా సేవ చేశానో.. అదే స్ఫూర్తితో అదే కట్టుబాటుతో పనిచేస్తా. ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరే దానికి మీ అందరి సమస్యల్లో నిర్ణయం తీసుకున్నాను.మనం ఎప్పుడు కూడా ఊహించని రకంగా ఈ ప్రాంతం సుందరీకరణగా తయారవుతుందని అన్నారు.

## భీమిలీ.. పై సర్వత్రా ఆసక్తి

విశాఖపట్టణం, ఫిబ్రవరి 29, మ్మడి విశాఖ జిల్లాలోని మరో నియోజకవర్గం భీమిలి. ఇప్పటి వరకు ఇక్కడ 16 ఎన్నికలు జరిగాయి. రానున్న 17వ ఎన్నికకు ఈ నియోజకవర్గం సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల సరళిని పరిశీలిస్తే ఆరుసార్లు తెలుగుదేశం, ఆరుసార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 2,21,575 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1,08,412 మంది ఉండగా, మహిళ ఓటర్లు 1,13,159 మంది ఉన్నారు. ఇక్కడ అత్యధికసార్లు ఆర్‌పీఎస్డీపీఎన్ రాజు వవిజయం సాధించారు. నాలుగుసార్లు ఇక్కడి నుంచి గెలుపొందారు. పీవీజీ రాజు మూడుసార్లు విజయాన్ని దక్కించుకున్నారు. 1952లో తొలిసారి ఈ నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన కె సూర్యనారాయణ తన సమీప ప్రత్యర్థి సీపీఐ నుంచి పోటీ చేసిన జీవీకేవీ రావుపై 987 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1955లో జరిగిన ఎన్నికల్లో పీఎస్పీపీ నుంచి పోటీ చేసిన జీకే రాజు తన సమీప ప్రత్యర్థి సీపీఐ నుంచి పోటీ చేసిన జీకేవీ రావుపై 7487 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1960లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పీవీజీ రాజు ఇక్కడ విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఆర్ మజుందార్‌పై 17,910 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1962లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పీవీజీ రాజు మరోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి సీపీఐ నుంచి పోటీ చేసిన జి రామానాయుడుపై 9332 ఓట్ల తేడాతో విజయాన్ని సాధించారు. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పీవీజీ రాజు మూడోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఎంఏ రావుపై 17,316 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సూర్యనారాయణ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఏఎన్ కోటపై 6002 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1978లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డి జగన్నాథరాజు తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్(రెబల్) కేఎస్ఎస్ఆర్ దేవిపై 21,355 ఓట్ల తేడాతో విజయం పొందారు. 1983లో టీడీపీ నుంచి పోటీ చేసిన పి ఆనంద గజపతిరాజు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డీజే రాజుపై 39,666 ఓట్ల తేడాతో గెలుపొందారు. 19985లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఆర్ఎస్డీపీఏఎన్ రాజు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వి శేషగిరిరావుపై 34,145 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1989లో టీడీపీ నుంచి మరోసారి ఆర్ఎస్డీపీఏఎన్ రాజు విజయం దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన కేవీవీ సూర్యనారాయణపై 32,214 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1994లో జరిగిన ఎన్నికల్లో నాలుగోసారి ఆర్ఏపీస్డిపీఏఎన్ రాజు విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కె శంకరరావుపై 24,828 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కర్రి సీతారామ్ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన ఆర్ఎస్‌డీపీఎఎన్ రాజుపై 241 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2009 ఎన్నికల్లో పీఆర్పీ నుంచి పోటీ చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన ఆంజనేయరాజుపై 6310 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన గంటా శ్రీనివాసరావు ఇక్కడ విజయం సాధించారు. వైసీపీ నుంచి బరిలోకి దిగిన కర్రి సీతారామ్‌పై 37,226 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇక్కడ గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన సబ్బం హరిపై 9712 ఓట్ల తేడాతో విజయం సాధించారు. వచ్చే ఎన్నికల్లో భీమిలి నుంచి ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఎవరు బరిలోకి దిగుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. సిటింగ్ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు గడిచిన ఎన్నికల్లో గెలిచిన తరువాత మంత్రిగా క్యాబినెట్‌లో పని చేశారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు వైసీపీ నుంచి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే, ఇక్కడి నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ పోటీ చేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. టీడీపీ నుంచి ప్రస్తుతం ఇన్‌చార్జ్‌గా రాజాబాబు ఉన్నారు. గంటా శ్రీనివాసరావు ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అధిష్టానం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## వైభవంగా శ్రీకళ్యాణ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు

### ధ్వాజరోహణంతో వేదోక్తంగా ప్రారంభం





తిరువతి,ఫిబ్రవరి29: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ధ్వజారోహణ ఘట్టంతో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు స్వామివారికి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మీన లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు.18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. కంకణబట్టార్ శ్రీ శేషాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జేఈవో శ్రీ వీరబ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ, కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 29 నుండి మార్చి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. శ్రీనివాసమంగాపురంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 4న గరుడసేవ, మార్చి 5న స్వర్ణరథోత్సవం, మార్చి 7న రథోత్సవం, మార్చి 8న చక్రస్నానం జరుగనున్నట్టు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. గురువారం రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామివారు పెద్ద శేష వాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. తమిళనాడులోని తిరునిన్రవూరుకు చెందిన శ్రీమద్ రామానుజ కైంకర్య ట్రస్టు ప్రతినిధులు రెండు గొడుగులను కానుకగా అందించారు. ఈ గొడుగులను ఆలయం వద్ద జేఈవో వీరబ్రహ్మంకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకాధికారి మరియు సిపిఆర్వో డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దొర్నిపాడు ఎస్.ఐ.గా సురేష్ బాధ్యతలు స్వీకరణ



దొర్నిపాడు, ఫిబ్రవరి:29, శ్రీ ప్రస్థానం న్యూస్:- దొర్నిపాడు మండలం నూతన ఎస్.ఐ.గా బి. సురేష్, గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్.ఐ. గా పని చేసిన తిరుపాల్,కి బదిలీ లో భాగంగా నందవర్గం,కు బదిలీ కావడంతో ఈ స్థానంలోకి కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్ఐ.గా పని చేసిన బి.సురేష్,ను నియమించారు.. భాద్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.. మరి ముఖ్యంగా యువత డ్రగ్స్ సరఫరా, మట్కా, జూదం, వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి అని అన్నారు.. వాహన దారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు.

# టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి టైలర్స్ కు ఆర్థిక సహాయము

## గడివేముల టైలర్స్



శ్రీ ప్రస్థానం- పాణ్యం ఇంచార్జ్: పాణ్యం నియోజకవర్గం: నియోజకవర్గ పరిధిలోని గడివేముల మండలంలో గురువారము టైలర్స్ అసోసియేషన్ వారి నుండి ఆర్థిక సహాయం గడివేముల మండలంలో టైలర్ గా పనిచేస్తున్న ఆకుల సోఫీ సాయబ్ కు 5000 రూపాయల ఆర్థిక సహాయం అసోసియేషన్ టైలర్స్ వారు అందజేయడమైనది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ..... టైలర్లు గడివేముల మండల టైలర్స్అసోసియేషన్ నుండి టైలర్లకు ఎవరైనా ఇబ్బంది కలిగి అనారోగ్యంతో బాధపడుతూ ఉంటే వారికి ఆర్థిక సహాయం అందించి ఒకరికి ఒకరు సహాయపడుతూ ఈ అసోసియేషన్ ని ఇలాగే ముందుకు కొనసాగించాలని ఆదేశించడం అయినది, ఈ కార్యక్రమంలోమండలంలో టైలర్స్ గౌరవ అధ్యక్షులు,అబ్దుల్ రజాక్, ఉపాధ్యక్షులు, రసూల్ ఖాన్, ప్రెసిడెంట్, అబ్దుల్ రోఫ్, ( కోశాధికారి ) డి,చెన్నయ్య, ( సెక్రటరీ )దాసరి రామాంజనేయులు, టైలర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, అబ్దుల్ సుబహాన్,భూపాల్, శ్రీనివాసులు, అల్తాఫ్, కచ్చిన్ టైలర్ , సూపర్ స్టార్ టైలర్ , ఆకుల సోఫీ, నాగన్న, ఈ కార్యక్రమంలో తదితర టైలర్స్ పాల్గొన్నారు.

# ఏడిఐపి స్కీం ద్వారా భవిత కేంద్రాలకు టిఎల్ఎం కిట్లు





పెదపూడి శ్రీ ప్రస్థానం ప్రతినిధి:కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో గల భవిత కేంద్రము నందు విద్యను అభ్యసిస్తున్న నలుగురు దివ్యాంగ విద్యార్థులకు ఏడిఐపి స్కీన్ ద్వారా కాకినాడ సమగ్ర శిక్ష అభి వారిద్వారా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లను అందజేయడం జరిగింది ఆ కిట్లను పెదపూడి మండలవిద్యాశాఖ అధికారి సి వి వి సత్యనారాయణ మరియు ఎంపీపీ కేత తులసి గొల్లలమామిడాడ గ్రామ సర్పంచ్ లంక మున్నిలా చేతుల మీదగా విద్యార్థులకు అందించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కిట్లు చాలా విలువైనవని ఓఇఉ-2 గారు మాట్లాడులు ఈ కిట్లు చాలా విలువైనవి అని, వాటిని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని టీచర్లకు, తల్లిదండ్రలకు సూచించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ద్వారా వచ్చిన ఉచిత పుస్తకాలను కూడా పంపిణీ చేశారు ఈ కార్యక్రమానిలో పి.జ్యోతి, కేర్ గివింగ్ వాలంటరీ ఎం.సత్యవేణి, బి.విజయకుమార్ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలి

## తెలుగుదేశం,జనసేన ప్రభుత్వంలో ఏటా రూ. 1.20 లక్షలు ఇంటికి సాయం

సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:తేదేపా,జెనసేన పార్టీలతో ఏర్పాటు చేసే ప్రభుత్వంలో ప్రతి ఇంటికి రూ. 1.20 లక్షలు లబ్ధి చేకూర్చ నున్నందున ఎన్నికల శంఖారావం పేరుతో నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కలసి దీనిపై వివరించాలని పార్టీ నాయకులకు పెద్దాపురం తెదేపా అభ్యర్థి,సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పిలుపు నిచ్చారు.పెద్దాపురం తెదేపా కార్యాలయం ఆవరణలో గురువారం మధ్యాహ్నం నియోజక వర్గ పరిధిలోని పార్టీ నాయకులకు ప్రత్యేక ఎన్నికలకు సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ పార్టీలో చేరేందుకు ఎవరు ముందుకొచ్చిన చేర్చుకునేందుకు సంసిద్ధం గా ఉండాలన్నారు.ఎన్నికల ప్రచారం ఏ విధంగా చేపట్టాలి,ఎలా ప్రజల వద్దకు



వెళ్ళాలి,నోటిఫికేషన్ ముందు,తర్వాత ప్రచారం చేసే తీరును చినరాజప్ప వివరించారు.వచ్చే ఎన్నికల్లో తెదేపా - జనసేన ప్రభుత్వం రాబోతుందని, మంచి మెజారిటీతో గెలిపించడానికి ప్రయత్నం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.గ్రామ స్థాయిలో జనసేన నాయకులందర్ని కలుపుకుని ముందుకు సాగాలని,ఎక్కడా సమన్వయ లోపం లేకుండా చూసు కోవాలన్నారు.గతంలో మన ప్రభుత్వ హయాంలో పెద్దాపురం నియోజకవర్గం అభివృద్ధి చేశామని,అదే రీతిలో ఇప్పటికీ అభివృద్ధికి కట్టుబడి వున్నానని,గెలిచాక అంతే అభివృద్ధి చేస్తానని అన్నారు.మండల,గ్రామ స్థాయిలలో పార్టీ కోసం పనిచేసినవారెవ్వరిని మరచిపోలేమని,గ్రామ పార్టీ నాయకత్వాన్ని బలపరుస్తామని చినరాజప్ప చెప్పారు.టీడీపీ - జనసేన పొత్తులో పార్టీ బలపడిందని అన్నారు.అయితే క్లస్టర్,గ్రామ,వార్డు నాయకత్వాలు బాగా పనిచేయాలని కోరారు.ఎన్నికల విషయంలో నా వద్ద డబ్బులు లేకపోయినా,మీరే నా బలం అని కార్యకర్తలను ఉత్తేజ పరుస్తూ చినరాజప్ప మాట్లాడారు అభివృద్ధి కావాలంటే చినరాజప్పను గెలిపించాలని జనంలోకి తీసుకువెళ్లాలన్నారు.పెద్దాపురంలో 5వ తేదీ వరకూ ఎన్నికల ప్రచారం వార్డుల వారీగా చేస్తామని ఆయన ప్రకటించారు.తన మీద నమ్మకం ఉంచి చంద్రబాబు,లోకేశ్ తిరిగి తనకు టిక్కెట్ ఖరారు చేసినందుకు చంద్రబాబుకు మరోసారి చినరాజప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సభలో మాజీ మునిసిపల్ చైర్మన్,టీడీపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రాజా సూరి రాజు,తెదేపా రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు,పెద్దాపురం మండల పార్టీ అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి),సామర్లకోట మండల పార్టీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్,యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్,సామర్లకోట పట్టణ అధ్యక్షులు ఆడబాల కుమార స్వామి,యూత్ ప్రెసిడెంట్ వలురి దొరబాబు,మాజీ గూడా డైరక్టర్ ఎలిశెట్టి నాని,తెదేపా సీనియర్ నాయకులు గుమ్మళ్ళ రామకృష్ణ,భీమేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్,రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి కంటె జగదీష్ మోహన్ (బాబు) ,తెదేపా సీనియర్ నాయకులు పెంకే వెంకటేష్,మాజీ సర్పంచ్ సింగన అరవింద్ కుమార్,తాతపూడి కృష్ణ బాబు,కాపవరపు కుమార్,సామర్లకోట రైతు కమిటీ అధ్యక్షులు పోతుల శ్రీనివాస్ సత్యనారాయణ (శ్రీనివాస్) తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు అన్ని శాఖలు ఐక్యంగా కృషి చేయాలి

## ఏర్పాట్ల సమావేశంలో ఎమ్మెల్యే చిన రాజప్ప



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు ఐక్యంగా సహకరించాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు.గురువారం ఆలయ కార్యనిర్వధికారి నీలకంఠం అధ్యక్షతన భీమేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సావాల ఏర్పాట్లకు సంభందించి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి కాకినాడ ఆర్డీవో,ఇరిగేషన్,పోలీస్, రెవిన్యూ,పోలీస్ శాఖలకు చెందిన అధికారులు విధిగా హాజరు కావాల్సి ఉండగా ఇరిగేషన్,పోలీస్ శాఖలతో పాటు పలు శాఖల అధికారులు హాజరు కాలేదు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప,రాష్ట్ర కార్మిక నాయకులు, సీనియర్ వైసీపీ నాయకులు దవులూరిసుబ్బారావు లు మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాలకు సుదూర ప్రాంతాలనుంచి సైతం భక్తులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉందన్నారు.ఆలయ పుష్కరినిలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించే పద్ధతి ఉన్నందున కోనేరులో పరిశుభ్రమైన గోదావరి జాలాలు నింపే భాద్యత,గోదావరి కావువాలోనూ భక్తులు స్నానాలు ఆచరించే అవకాశం ఉన్నందున కాలువలోనూ శుభ్రమైన జలాలు ఉండేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ఆలయం వద్ద,లోపల పారిశుధ్య సేవలకు మున్సిపల్ అధికారులు భాద్యత తీసుకుని పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించాలన్నారు.ఇంకా బందోబస్తు విషయంలో పోలీస్ శాఖ నుంచి అవసరమైన సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా,క్యూ లైన్ ల ద్వారా భక్తులు సక్రమైన పద్ధతిలో వెళ్లి దర్శనం చేసుకునే విధంగా అధికారులు చూడాలన్నారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఏదైనా ఆరోగ్య పర ఇబ్బందులకు గురైతే వారికి సేవల అందించేందుకు వైద్య శిభిరాన్ని వైద్య అధికారులు ఏర్పాటు చెయ్యాలన్నారు.ఇంకా విద్యుత్ సరఫరా విషయంలో ట్రాన్స్ కో అధికారులు అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు.స్నానఘట్టాల వద్ద గజ ఈతగాళ్ళను ఏర్పాటు చెయ్యాలాన్నారు.ఇంకా సమావేశంలో జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ,కౌన్సిలర్ నేతల హరిబాబు,అగ్నిమాపక శాఖ అధికారి ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ జె రామారావు,ఇంచార్జ్ తహసీల్దార్ ఆర్ శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఉత్సవాల గోడ పత్రికలను ఎమ్మెల్యే తదితరులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలోని నాయకులు,కౌన్సిలర్లు,మాజీ ధర్మకర్తలు,ఆలయ అర్చకులు,భక్త నాయకులు పాల్గొన్నారు.

# కంబదహాల్ లో భారీ అగ్ని ప్రమాదం కాలిపోయిన గడ్డివాములు నాలుగు గుడిసెలు నాలుగు లక్షల ఆస్తి నష్టం..!





శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్ద కడుబూరు మండలంలోని కమ్మదహళ్ గ్రామంలో గురువారం భారీగా అగ్నిప్రమాదం సంభవించింది, అగ్ని ప్రమాదంలో ఏడు గడ్డివాములు 4 గుడిసెలు బూడిద అయ్యాయి, సర్పంచ్ దస్తగిరి ,ఉచ్చప్ప, గురన్న, నారాయణ, పింజరి హుసేని, బోడు తిమ్మప్ప ,కలగట్ల పక్కిరప్ప, కులుమాల తిమ్మప్ప గడ్డివాములు మంటల్లో ఖాళీ బూడిద అవ్వడంతో , మొత్తం నాలుగు లక్షల ఆస్తి నష్టం సంభవించింది అని వారు తెలిపారు, ఎమ్మిగనూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారు, గడ్డివాములు కాలిపోయి పంటలు లేక కరువు కాలంలో రైతులు కష్టపడి వేసుకున్న గడ్డివాములు అగ్ని ప్రమాదంలో పాలిపోవడంతో రైతన్నలు కన్నీరు మున్నీరు అవుతున్నారు, వ్యవసాయంలో తమకు అండగా పాడి లో తమ కుటుంబ సభ్యులుగా ఉండే పశువులలకు మేత వేసుకున్న గడ్డివాములు కాలిపోవడంతో పశువులకు మేత ఏ విధంగా సమకూర్చుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు, ఈ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరారు, ఇందులో గ్రామ ప్రజలు అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# హిటాచి(ప్రొక్లైన్) కు నిప్పటించిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలి..

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే ,ఎమ్మెల్యే, ఏ.పి. నీటి పారుదల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి..

దొర్ని పాడు,ఫిబ్రవరి:29, శ్రీ ప్రస్థానం న్యూస్:- మండలంలోని చాక రాజు వేముల - డబ్ల్యూ. గోవిందిన్నే, గ్రామాల మధ్య జరుగుతున్న రహదారి నిర్మాణ పనుల నిమిత్తం బుదవారం రాత్రి నిలిపిన హిటాచి ప్రొక్లైన్ ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పటించారు.. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రి జెంద్ర



రెడ్డి, ఏ.పి. నీటి పారుదల శాఖ సలహాదారు గంగుల ప్రబాకర్ రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ శివ రామి రెడ్డి,ఆళ్లగడ్డ సీఐ. హనుమంత్ నాయక్,లు కలిసి గురువారము సంఘటన స్థలానికి చేరుకొని దుండగుల చేతిలో నిప్పు మంటకు గురైన ప్రోక్లైన్ ను పరిశీలించారు..అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్న నేపథ్యంలో ఓర్వలేక పతకం ప్రకారమే ఇలాంటి దాడులను చేయించడం అనేది హేయమైన చర్య అని అన్నారు.. మా రాజకీయ జీవితంలో మునుపెన్నడూ కూడా ఇలాంటి దాడులు జరగలేదన్నారు.. ఇలాంటి వారిని ప్రోత్సహించే వారిని గ్రామాల్లో సైతం ప్రజలు తిరగనివ్వరని చివరకు దేవుడూ కూడా క్షమించరన్నారు..కానీ ఈ రోజు ఇలా జరగడం చాలా బాధాకరం ఉందని అన్నారు.. ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి వారపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు కఠినంగా శిక్షించాలని సి. ఐ. హనుమంత్ నాయక్,కు అదేశించారు.. అనంతరం దబ్బ్యు గొందిన గ్రామంలో వెలిసిన మూల పెద్ద మును దర్శించుకున్నారు.. వీరి వెంట సింగిల్ విండో చైర్మన్ భూమా చెంచి రెడ్డి, యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్,సచివాలయం మండల కన్వీనర్ శివా రెడ్డి,సర్పంచ్, శివ రామి రెడ్డి, వైసిపి నాయకులు భూమా శ్రీనివాస రెడ్డి, శాంతయ్యా బోయ చిన్న మద్దిలేటి, జాకీర్ హుస్సేన్,రఫీ, విష్ణు వర్ధన్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

# భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న నూతన ఎమ్మార్వో శ్రీనివాస్



సామర్లకోట శ్రీ ప్రస్థావం ప్రతినిధి:పంచారామాల్లో ఒకటైన శ్రీ కుమారరామ భీమేశ్వర స్వామి వారిని గురువారం సామర్లకోట తహసీల్దార్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.సామర్లకోట తహసీల్దార్ కుమారి ఎన్నికలలో భాగంగా బదిలీ కాగా గత కొద్ది కాలంగా డిప్యూటీ తహసీల్దార్ ఆర్ శ్రీనివాసరావు ఇంచార్జి భాద్యతలు నిర్వర్తిస్తున్నారు.అయితే ఆయన కూడా కాకినాడ రూరల్ మండలానికి బదిలీ కాగా స్థానిక తహసీల్దార్ గా పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండల తహసీల్దార్ గా పని చేస్తున్న శ్రీనివాస్ ను నియమించగా ఆయన గురువారం విధుల్లో చేరారు.అనంతరం ఆయన భీమేశ్వరాలయంలో స్వామివారిని,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం ఆలయ ఈవో నీలకంఠం ఆధ్వర్యంలో నందిమండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.తదుపరి జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల,పెద్దాపురం ఆర్డీవో సీతా రామారావు లను మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాన్,వీఆర్వోలు ప్రసాద్,లోవరాజు,మురళి తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

## డాక్టర్ శివ మోహన్.సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ శివ మోహన్ తెలిపారు. గురువారంమండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 తేదీన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 0-5 సంవత్సరాలలోపు పిల్లలు 2852 మంది ఉన్నారన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు 27 కేంద్రాలు, 108 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, హెల్త్ ఎడ్యుకేటర్, సిహెచ్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ లోపం....!

29 ఫిబ్రవరి (ప్రస్థానం న్యూస్) ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం లో ఇప్పుడిప్పుడే బలపడుతున్న కుక్కునూరు మండల బీజేపీ కు షాక్ తగిలింది.కుక్కునూరు మండకంలోని బీజేపీ లో అసంతృప్తి సెగ రగిలింది. మండలంలోని చీరవల్లి గ్రామానికి చెందిన బాణాల వీరాచారి బీజేపీ నాయకుడుగా ఉన్నారు.ఉన్నట్టుండి బీజేపీ ని వీడి,కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.మండల కాంగ్రెస్ అద్యక్షులు గజ్జి రాజులు ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.బీజేపీ పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు లేదని, అదేవిధంగా పార్టీలో లేని వారిని,పార్టీలో ఉన్న వారి కంటే ఎక్కువగా కలుపుకోని పోవడం,మండల నాయకత్వ ఒంటెద్దు పోకడలు నచ్చకపోవడంతో పార్టీని విడినట్లు సమాచారం.కష్టపడి పని చేస్తున్న వారిని అనగతొక్కటం పేరు ప్రతిష్టలు కోసం కొందరు ప్రయతిస్తూ నాయకుల దృష్టిలో ఉంటున్నారని సమాచారం.నాయకత్వ లోపాలను జిల్లా పెద్దల దృష్టిలో పెట్టినా ఎన్నికల సమయం కావటంతో పెద్దగా పట్టించుకోక పోవడంతో ఇలా బయటికి వెళ్ళటానికి కారణంగా చెప్పవచ్చు.



EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757